
# మాగంప

సింగరాజు రామచంద్రమూర్తి



బొమ్మ: శ్రీ బాపు

ఈ కథలో నా పాత్ర ఎటువంటిదో నాకే తెలియదు. అయితే ఇందులోని వాళ్ళందరూ నాకు కావలసినవాళ్ళు. వాళ్ళకి కూడా నేను కావలసిన దాన్నే! ఇందులోని సంఘటనల ప్రభావం నామీద ఉన్నా వాటితో నేరుగా నాకు సంబంధంలేదు.

మా ఇంట్లో ఉన్నవాళ్ళం నలుగురం. నేను చిన్నత్తయ్య, మావయ్యగారు, కథానాయకుడు శేఖరంబావ. నిజానికి నేను ఈ ఇంటిలోని సభ్యుల సంఖ్యలో ఒకతెనయినా ప్రస్తుతానికి ఈ ఇంట్లో దాన్నినాను. మా ఊళ్ళో చదువుకునే అవకాశం లేకపోవడంవలన మా చిన్నత్తయ్య గారింటిలో ఉంచారు నన్ను మా నాన్నగారు.

ఈ కథ మొదలు పెట్టేందుకు సరయిన వాతావరణం సంవత్సరంలో కనీసం అరడజను సార్లు ఉంటుంది మా ఇంట్లో. నా చిన్న తనంలో ఇంకొంచెం తక్కువగా ఉండేదిగాని ఈమధ్య పెరుగుతోంది.

కారణం మా పెద్దత్తయ్య రాకపోకలు ఈ మధ్యన మరీ ఎక్కువవడం.

మా పెద్దత్తయ్య చాలా సరదాగల మనిషి— కలుపుగోలు. నన్ను 'కోడలా' అంటూ సిగ్గులో ముంచుతుందనికాదు నేను ఆమాట చెప్పడం— అందరూ అనుకునే మాటే అదే.

ఆవిడ రాకతో మా ఇంటి వాతావరణం మారి పోతుంది. 'ఏమిటే అక్కయ్యా, ఇప్పుడప్పుడే రానన్నావు కదటే!' అంటుంది మా చిన్నత్తయ్య.

'కడుపు తీపి నిలవనిస్తుందేమిటి?' అంటుంది ఆవిడ.

దాంతోటే మా చిన్నత్తయ్యకి మరి నోట మాట పెగలదు. నావంక ఒక్కసారి చూసి లోప లికి వెళ్ళిపోతుంది.

ఈసారి మాత్రం పెద్దత్తయ్యకి ఒంట్లో బావుండటంలేదని తెలిసి మందిప్పించుదామని పట్టుబట్టి తెప్పించారు మావయ్యగారు. నన్నూనే కాసేపు ఆవిడ ఆరోగ్య విషయాలు మాట్లాడటం అయినాక—

'ఏమే అమ్మడూ, కులాసానా? బావేడి' అంది.

'లోపలున్నట్టున్నాడత్తయ్యా. పిలవమంటావా?'

'పిచ్చిపిల్లా, ఉత్తప్పుడు వాడితో మాట్లా డేందుకే భయపడతావెందుకే? నువ్వు మాట్లాడి నంత మాత్రాన వాడి చదువు పాడయిపోతే వాడింకేం అఘోరిస్తాడే చదువు?... చదువు... చదువు, అది తప్ప జీవితంలో వేరే పుణ్యం, పురుషార్థం లేనట్టు మాట! దీందంతా మరీ చోద్యం.'

'పోనీలే అత్తయ్యా, చిన్నత్తయ్యాది లెక్క ప్రకారం జరగాలనే మతం .... పిలవమంటావా ?'

'పిలు పిలు.'

తరువాత కొద్ది సేపటికి ఏదో తప్పు చేసిన వాడిలా ముఖం పెట్టుకుని శేఖరం బావ ఆవిడ ముందు నిలబడ్డాడు.

'ఏరా నాయనా, పున్నాకాలగాడవేగాని ప్రవ వం ఎరగవా ఏమిటిరా?'

దీనికి శేఖరం బావ ఏమంటాడో, ఆ తరువాత పెద్దత్తయ్య ఎంతగా కృంగిపోతుందో నాకు తెలుసు. కనుకనే ఆవిడని ఓదార్చేందుకొక్కడ సిద్ధంగా ఉంటాను.

'పరీక్షలు కదూ పెద్దమ్మా అందుకు చదువు తున్నాను.'

అప్పటిదాకా ఉన్న ఉత్సాహం, నవ్వు అన్నీపోయి చిన్న పిల్లలా కళ్ళనీళ్ళు ఒత్తుకుంది ఆవిడ 'ఎప్పుడూ అదేమాట! నన్ను 'అమ్మా' అనరా నేను నీకు అమ్మనురా' అంటూ.

బావ మాట్లాడకుండా తన గదిలోకి వెళ్ళి పోయాడు.

'చూడవే, సరోజా, వాడు అంత కచ్చిపట్టి నట్టు నన్ను 'పెద్దమ్మా' అని పిలుస్తాడు. 'అమ్మా' అంటే వాడినోటి ముత్యాలు రాలిపోతాయిటే!' అంది.

'పోనీలే అత్తయ్యా, దీనికి మీరింతగా బాధ పడి పోవడం ఎందుకు?' బావతత్వం ఎరగనిదా ?'

'చూస్తుంటే ఎరగనట్టే అగపడుతోంది. చిన్నతనంలో ఎంత మేధకుడుగా ఉండేవాడు? నా కొంగు వదలకుండా తిరిగేవాడు!... నేను ఒక్క క్షణం కనబడకపోతే చాలు గోల పెట్టేసేవాడు. ఆ ప్రేమ అంతా ఏమయిపోయిందో ?' పెద్ద త్తయ్య గొంతు పూడిపోయింది. కళ్ళ నిండా నీళ్ళు

చెందాయి.

అంత మనిషి అలా బెంబేలు పడిపోవడం చూస్తుంటే నాకే కష్టం వేసింది. అయితే ఆవిడని ఓదార్చేపాటి వయస్సూ, అనుభవం నాలో లోపించాయి. అందుకే ఎప్పటిలానే ఇప్పుడూ మాట్లాడకుండా ఉండిపోయాను.

'వాడి బాగుకోరి, వాడి ఉన్నతిని కోరి ఆనాడు నేనాపని చేశాను. అప్పటి నా పరిస్థితి అటువంటిది. ఏం చేయాలో తెలియని అయోమయావస్థలో ఉన్న నన్ను ఈయన ఆలోచించుకోనివ్వలేదు. ఆలోచించేందుకు అసలు ఆనాడు నాకు మరో ఆలోచనంటూ ఏడిసింది కనుకనా!' అంది ఆవిడ.

తరువాత ఆవిడ చెప్పబోయేది నాకు తెలుసు. ఆనాటి తన పరిస్థితిని వివరిస్తుంది. అది వినేందుకు నేనూ సిద్ధమే! ఎప్పటికప్పుడు మొదటి సారి వింటున్నట్లు ముఖంపెట్టి కూర్చోవడం నాకు అలవాటే! అంతకన్న నేనామెకు చేయగలిగిన సాయమూ లేదు కనుక !

'అవతల అటా ఇటా అన్నట్లున్నారు మీ పెద్ద మావయ్య. ఉన్నదంతా వూడ్చి పెడుతున్నా ఆయన జబ్బు డాక్టర్లకు వంగలేదు. ఆ రోజులటువంటివి. 'క్షయ' అంటే చాలు కొంప గుండం అయినా మనిషిని దక్కించుకోలేనని అధైర్య పడిపోయాను. రాజులకి రావలసిన రోగం, అర్భకపు బడిపంతులుకి అందునా ముగ్గురు పిల్లలతో అంతంత మాత్రంగా జీవితం వెళ్ళమారుస్తున్న ఆయనికి వస్తే బ్రతుకు మీద ఇంకా ఆశ ఎలా మిగులుతుంది.

దిక్కుతోచని ఆ స్థితిలో దేముడి లాగా—నిజంగానే దేముడి స్వరూపంలాగే అగపడ్డాడు—వచ్చాడు మీ చిన్నమావయ్యగారు.

ఆ మహారాజు కాస్తా పోయినాక జరగవలసిన తతంగం అంతా జరిపించాడీయనే! ఆ బడిపంతులు ఉద్యోగం బాపతు డబ్బు చేతికి వచ్చింది కొద్దిగా. దాంతో నేనూ, పిల్లలూ, వాళ్ళ చదువులూ....

సరిగ్గా అప్పుడు చిన్నమావయ్య అన్నారు 'వదినగారూ, మీరు మరోలా అనుకోకపోతే నేనొక విషయం చెబుదామనుకుంటున్నాను. పిల్లలతో, వాళ్ళ చదువులతో మీరు నలిగిపోతారు. మీకు చన్నీళ్ళకు వేన్నీళ్ళుగా ఉండగలనే తప్ప మొత్తం బాధ్యత వహించగలిగిన తాహతు ప్రస్తుతం నాకూ లేదు.... అందుకని..... పెద్ద పిల్లవాడిని నేను వెంట తీసుకు వెడతాను. నాకూ పిల్లలు లేరు. కలుగుతారన్న ఆశా లేదు. ఒక వేళ కలిగినా ఈనాడు చెబుతున్నాను, వీడే నాకు పెద్ద కొడుకు. నాకు పుట్టిన వాళ్ళు వీడికి తరువాత వాళ్లే! వాడి బరువు బాధ్యతలన్నీ నావి. అంతమాత్రాన వీడితో మీ సంబంధాలు త్రెంచుకోనవసరం లేదు. మనందరం కావలసిన వాళ్ళం ఆదీ మీకు పరాయిది కాదు. స్వయానా చెల్లెలు.. ఆలోచించండి' అని.

మొదట నాకీ ఆలోచనే కష్టం అనిపించింది. ఉన్నవాళ్ళు ముగ్గురే కనుక వాళ్ళని నా ప్రాణంగా పెంచుకున్నాను. అందులోనూ పెద్దవాడికి నన్ను వదిలి క్షణం కూడా ఉండటం అలవాటు లేదు. వాడిని వదలడం అన్నది నా వూహాకందని విషయం.

అందుకనే వెంటనే అనేశాను 'కలో గంజో పోసి నా పిల్లల్ని పోషించుకోగలను' అని.

'కాదనను కాని మగ పిల్లలు సరయిన చదువు లేకపోతే ఎందుకూ పనికిరారు. మీరొక్కరూ ఈ బరువు భరించేకన్న మాకు కూడా పంచుకునే అవకాశం ఇవ్వండి. పిల్లల్ని పెంచడం అన్న ఆనందంలో కూడా మాకూ భాగం ఇవ్వండి. ఇది నా కోరిక. బాగా ఆలోచించి రేపు చెప్పండి' అని ఆయన బయటికి వెళ్ళిపోయాడు.

చీకట్లో కూర్చున్న నాకు ఎదురుగా శేఖరం నుంచున్న చాలా సేపటికిగాని వాడున్నాడన్న స్పృహ రాలేదు.

తృళ్ళిపడి వాడివంక చూశాను.

అన్నీ విన్నాడు లాగుంది 'నన్ను పంపించేస్తావా అమ్మా!' అన్నాడు.

గుండెల్లో పొడిచినట్లయింది కావలించుకుని ఏడ్చేశాం ఇద్దరమూను.

మర్నాడు చిన్న మావయ్య బయలుదేరే వేళకి ఉట్టి చేతులతో వాడూ వెళ్ళి ఆయన పక్కన నిలబడ్డాడు 'నేనూ వస్తాను బాబాయిగారూ!' అన్నాడు.

'వెళ్ళకురా నాయనా' అనేందుకు నాకు నోరు రాలేదు. వాడి భవిష్యత్తు బాగుపడుతుంది. చదువుకుంటాడు. ఉద్యోగస్తుడవుతాడు. నలుగురిలో పేరు తెచ్చుకుంటాడు. అది నాకు కాదూ! గుండె రాయి చేసుకున్నాను.

'బట్టలు తీసుకెళ్ళు నాయనా' అన్నాను.

'తమ్ముడికి ఉండనీ అమ్మా!' అని వాడన్నప్పుడు నేనింక అక్కడ నిలబడలేక ఇంట్లోకి వెళ్ళి పోయాను. ఎంత సేపలా పడి ఉన్నానో నాకే తెలియదు.

లేచి చూసేసరికి నా పక్కన గిరి, పద్మ కూర్చుని ఉన్నారు. శేఖరం లేడు!

వాళ్ళ ముఖాలు చూడలేక పోయాను.

'అన్నయ్య చదువుకుందుకు పిన్నిగారింటికి వెళ్ళాడుట కదమ్మా' అనడిగాడు గిరి.

''అవున్నాన్నా, వాడిని పెంచే ఓపిక నా చేతల్లో లేక వాళ్ళకి అప్పగించేశాను' అన్నాను.

నా మాటలు వాళ్ళకి అర్థం కాలేదు. ఏడవడం మొదలెట్టారు. 'అన్నయ్యని రమ్మనమ్మా లేకపోతే మనం కూడా పోదామమ్మా!' అంటూ. వాళ్ళకి అన్నయ్యంటే అంత ప్రాణం. శేఖరానికి వీళ్ళిద్దరు రెండు కళ్ళు. వీళ్ళని విడదీసినదాన్ని నేను.

కట్టుబట్టలతో నన్ను వదిలినవాడు ఈనాడింత వాడయ్యాడు. నువ్వే చెప్పు సరోజా, వాడి బాగు కోరికదూ నే నా నాడు వాడిని వదులుకుంది! అందులో నా తప్పేమయినా ఉందా? అటువంటి పరిస్థితుల్లో నేను చేయగలిగింది మాత్రం ఏముంది?' అని కాసేపాగి 'నన్ను వాడు ఆఖరుసారిగా 'అమ్మా' అని పిలిచింది ఆ రోజునే! మళ్ళీ వాడిచేత నోరారా 'అమ్మా' అనిపించుకోవాలని తల్లిప్రాణం ఎంత అల్లాడి పోతోందో వాడికేమయినా తెలుసువా? అంత పరాయి దాన్నయిపోయానా? ఏమిటి నా తప్పు?' అంటూ ఏడ్చేసింది.

మాట్లాడకుండా ఆవిడవంక చూశాను.

మనిషి బాగా కృశించి పోయింది. ఇదివరకు ఉండే ఉత్సాహం అంతా చచ్చిపోయినట్లుగా ఏదో ఆశతో బ్రతుకుతున్నదానిలా అగపడుతోంది.

ప్రతిసారి మా ఇంటికి వచ్చేప్పుడు ఎంతో ఉత్సాహంగా వస్తుంది. బహుశ 'ఈ సారయినా కొడుకుచేత 'అమ్మా' అనిపించుకో గలను' అనుకుంటుం దనుకుంటా. అప్పుడూ, బావకి మాత్రం ఎందుకో అంత పట్టుదల. ఆవిడ ఎదుర చూసే ఆ పిలుపు అంటే అతనికి కలిగే నష్టం ఏముంది?

నా ఆలోచనలకి అంతరాయం కలిగిస్తూ చిన్నత్తయ్య పిలుపు వినబడింది బయటనుంచి.

'అమ్మాయి సరోజినీ, పెద్దత్తయ్యని డాక్టరు దగ్గరకు తీసుకుని వెళ్ళమని చెప్పు శేఖరానికి. నువ్వు కూడా వెళ్ళు తోడుగా' అని.

లేచి నిలబడ్డాను.

రిక్షాలో పోతుంటే పెద్దత్తయ్య బావతో 'గిరి మొన్న స్కూలు ఫైనలు పాసయాడు నీకు తెలుసు కదురా నాయనా, బాబాయి గారితో వాడి కాలేజి చదువు విషయం చెబుతావా?' అంది

'బాబాయి గారెవరూ?'

'అదేరా.... చెప్పవే సరోజీ' అంది ఆవిడ చెప్పలేక.

నా కర్థం అయిపోయింది ఆవిడ బాధ. బావకి కూడా తెలుసుగాని తెలియనట్టు నాటకం! అందుకే విసుగ్గా అన్నాను 'చిన్న మావయ్యగారు బావా' అని.

'నాన్నగారా!'

అత్తయ్య ఏమీ మాట్లాడలేదు.

మళ్ళీ నేనే అందుకుని 'ఆవిడ చెప్పిన అనఅ విషయం అయినా అర్థమయిందా?' అనడిగాను.

'ఆయన్ని నేనా విషయం అడగను.'

అత్తయ్య ముఖం చూడలేక పోయాను.

తిరిగి వస్తుంటే అత్తయ్య అడిగింది నన్ను. 'ఏమన్నాడూ డాక్టరు గారు?' అని.

ఏం చెప్పమంటావు అన్నట్లు చూశాను బావ వంక.

'త్వరలోనే నయమయి పోతుందన్నాడు' అన్నాడు బావే.

'నయమయాక పోతానన్నాడన్నమాట!'

'మాటలకలా అర్థాలు తీస్తావెందుకు? జబ్బు నయమవుతుందన్నాడు అంతే!' అన్నాడు విసుగ్గా.

బావ ఎందుకంత కటువుగా మాట్లాడుతాడు? తల్లి అన్న భావం కలగదా? అని ఆశ్చర్యం వేసింది.

సాయంత్రం డాబామీద ఒక్కడూ నిలబడి రోడ్డు వంక చూస్తున్నాడు బావ. 'షికారుకి వెళ్ళలేదేం?' అనడిగాను దగ్గరగా వెళ్ళి.

నా వంక చూసి అంతలోనే ముఖం తిప్పేసుకుని రుమాలుతో తుడుచుకున్నాడు. కాని ఆ కాసేపులోనే గ్రహించాను బావ ఏడుస్తున్నాడని.

'ఎందుకు బావా అదోలా ఉన్నావు?'


తదేకంగా నా వంక కాసేపు చూసి 'ఆవిడ ఎక్కువకాలం బతకదు' అన్నాడు.

ఉత్తరాలు రాసేవారికి మనవి: ఉత్తరాలు వీలయినంత చిన్నవిగా ఉండాలి! కాగితానికి ఒకవయిపునవే వ్రాసి ఉండాలి. రాసినవారి పేరు, చిరునామా తెలుగు అక్షరాలలోనే వ్రాయాలి. వీలయినంత దాకా ఇంగ్లీషు, ఇతర భాషల అక్షరాలు వాడవద్దని లేఖకులకి మనవి చేసుకుంటున్నాము. (సం)

ఎలెక్ట్రిక్ & రేడియో
ఇంజనీరింగ్ కోర్సు
ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్, రేడియో రిపేరింగ్, అసెంబ్లింగ్, ఎలెక్ట్రికల్ సూపర్‌వైజరీ, స్కూలింగ్ పరీక్షలకు సమగ్రమైన గైడ్ (500 బొమ్మలు గలది).
రు. 12-50. వి. పి. పోస్టేజి రు. 2.
SULEKHA BOOK DEPOT
(E) ALIGARH.

3 చీరలు ఉచిత బహుమతి.
కాశ్మీర్ బెంగుళూరు ఆర్ట్ సిల్కు చీరెలు సరికొత్త ఆకర్షణీయమైన నమూనాలలోను, రంగులలోను వాడుకలో గలవు. పెద్ద సైజులలో మాత్రమే లభించును. 1 డిబ్బీ చీరె రు. 13-50, 2కి రు. 26 3కి రు. 37-50, 4కి రు. 47

రెండు లేక అంతకు పైన చీరెలకు ఆర్డరు పంపిన వారికి బ్లౌజు గుడ్డ ఉచితం. మీ ఆర్డరును పోస్టు పార్శిల్ ద్వారా పంపెదము
Atlas Lit Co., (APT-99)
P. B. 1329, Delhi-6.




# ముగింపు

ఉలిక్కి పడ్డాను 'ఏమిటీ పెద్దత్తయ్యా?'

అవునన్నట్లు తల ఊపాడు. కాసేపు మాట్లాడకుండా ఉండిన తరువాత నా మనస్సులోని మాట అడిగాను 'ఎందుకూ ఆవిడతో అంత కటువుగా ఉంటావు? అమ్మ కదా!'

'అందుకనే!'

'అంటే?'

'నీకు తెలియదు సరోజా నేనెటువంటి పరిస్థితుల్లో చిక్కుకుని ఉన్నానో!... పొద్దున్న నీకు చెబుతోంది కదా నేనావిడని చిన్నతనంలో ఎంతగా ప్రేమించేవాడినో?'

'విన్నావా?'

'ఆ. ఇప్పుడే కాదు. నీతో ఆవిడ ఆ మాట చెప్పే ప్రతిసారి వింటూనే ఉంటాను.... అంతగా ప్రేమించే వాడినని, తల్లి క్షణం దూరం అయినా భరించగలిగే వాడిని కాదని ఆవిడే చెబుతోంది కదా— అటువంటి వాడిని ఒక్కసారిగా శాశ్వతంగా దూరంగా పొమ్మంటే వాడేమయిపోతాడు?'

'అది నీ కోసం నీ భవిష్యత్తు కోసం బావా!'

'నా కోసం— నా కోసం!... నాకు కావలసింది ప్రేమ! కడుపు నిండా తిండి, వంటికి ఖరీదయిన బట్టలూ కావు. నా వాళ్ళతో గంజి త్రాగడం! నా వాళ్ళతో పాటు చిరిగిన బట్టలు కట్టుకుని తిరగడం! ఆ చిరిగిన బట్టలతోనే చిరిగిపోయిన పలక పట్టుకున్న నాతమ్ముడిని బడికి తీసుకువెళ్ళడం! ఆ చిరిగిన బట్టలతోనే కొనుక్కునేందుకు ఏమీ ఇవ్వలేదు అమ్మ అని ఏడుస్తున్న చెల్లెల్ని బుజ్జగించడం! అది సరోజా నాకు కావలసింది. థర్డ్ ఫారంతోనే చదువు ఆపేసినా ఎక్కడన్నా చుక్కా షాపులో పని చేసినా కష్టపడి సంపాయించిన నాలుగు రూపాయిలు తల్లి చేతిలో పోసినప్పుడు ఆవిడ ముఖంలో వెలిగే ఆనందం కావాలి సరోజా నాకు!....ప్రేమ.... నాకు కావలసింది ప్రేమ! నేను పోగొట్టుకున్న ఆ రోజులు, పోగొట్టుకున్న ఆప్యాయతా ఈ వాడు ఇవ్వగలడా?'

బావ కంఠం పూడిపోయింది. విషయం ఎందుకు కదిపానా అని బాధ పడ్డాను. 'పోనీలే బావా, ఇప్పుడవన్నీ ఎందుకు?'

అతను నా మాటలేమీ పట్టించుకోలేదు.

'నాన్నగారు పోయారు. పోవడమంటే పెద్దగా తెలియని వయసు నాది. అంతకన్న ముఖ్యం నాన్నగారి దగ్గర చనువు లేకపోవడం. పాపం, మమ్మల్ని పోషించి మనుష్యులుగా నిలబెట్టే యజ్ఞం వలన ఆయన మాకు దూరంగానే ఉండి పోయారు. బడి, ట్యూషన్లు— అదే ఆయన లోకం.

అందువలన నాన్నగారు ఇంకలేరు అనిపించినా కొండంత అమ్మ ఉందిలే నాకేం కావాలి అనిపించింది.

అప్పుడు ఈయన— అప్పట్లో బాబాయిగారు— వచ్చారు. వాళ్ళిద్దరి మాటలూ వినగానే నాకు గుండాగి పోయింది. ఈ ఇల్లూ, తమ్ముడూ, చెల్లెలూ అన్నిటికీ మించి 'అమ్మ'ని వదిలి వెళ్ళడమేనా అని నిలదీసేసింది.

అక్కడికీ అమ్మ ఒప్పుకోదు 'మనకున్న దాంతోనే బ్రతుకుదాం నాయినా' అంటుందన్న ఆశతోనే వెళ్ళి 'నన్ను పంపించేస్తావా అమ్మా' అని అడిగాను.

మాట్లాడకుండా ఏడిచేసింది అమ్మ.

ఆ రాత్రి నాకు అన్నం సహించ లేదు. ఎంతసేపు వంటరిగా కూర్చున్నానో నాకే తెలియదు. లోపల తమ్ముడూ చెల్లెలూ పడుకుని ఉన్నారు. వాళ్ళ మధ్య నా కోసం స్థలం ఉంచారు. అది వాళ్ళకి అలవాటు. నేనంటే అంత ప్రేమ వాళ్ళకి. అన్నయ్యే వాళ్ళ కంటికి యువరాజు.

వెళ్ళి మధ్యలో పడుకున్నాను. నిద్ర పట్టలేదు. కాసేపటికి చూస్తే ఇద్దరూ నా మీద చేతులు వేసుకుని నా వైపు తిరిగి పడుకుని ఉన్నారు.

రేపు ఈ స్థలం ఖాళీగా ఉంటుంది. వీళ్ళకి అన్నయ్య ఉండడు. అని తలుచుకుంటే ఏడుపొచ్చేసింది... ముగ్గురుకీ ఒకే దుప్పటి కప్పుకోవడం అలవాటు. వాళ్ళని వదిలి వెళ్ళిపోతున్నా ననుకునే సరికి నాలో ఏదో పెద్దతనం వచ్చేసినట్లయింది.... దుప్పటి వాళ్ళద్దరికీ నిండుగా కప్పి వాళ్ళని చూస్తూ కూర్చున్నాను ఎడంగా.

మర్నాడు బాబాయిగారితో వెళ్ళిపోతుంటే చూడలేక అమ్మ లోపలికి వెళ్ళిపోయింది. తమ్ముడడిగాడు 'ఎక్కడికి రా అన్నయ్యా' అని.

'నే వెళ్ళిపోతున్నాను నానా!' అన్నాను.

'ఎక్కడికి?' అంది చెల్లెలు. 'ఎప్పుడొస్తావు' అన్నాడు గిరి.

'దూరంగా వెళ్ళిపోతున్నాను. ఇక రాను' అన్నాను ఏడుస్తూ.

వాళ్ళిద్దరూ ఏడ్చేశారు.

ఇదంతా చూస్తున్న బాబాయిగారు నవ్వి 'నన్నాసుల్లారా, రాకపోవడమేమిటిరా ఎప్పుడు కావాలంటే అప్పుడొస్తాడు. పద శేఖరం' అన్నారు.

ఆఖరు సారిగా వాళ్ళని, ఆ ఇంటిని చూస్తూ రిక్షా ఎక్కాను. దారి పొడుగునా భయం— నా కోసం వాళ్ళిద్దరూ రోడ్డు మీదికి వచ్చేసి తప్పిపోతారేమోనని! ఆ మాటే ఆయనతో అంటే నవ్వేసి 'రారులే!' అన్నారు.

ఆయనకేం తెలుసు ఇటువంటివి!

అప్పటికి నాకు ఏడు సంవత్సరాలే అయినా కళ్ళకి కట్టినట్టు అదంతా గుర్తుంది. ఎందుకంటావు సరోజా? నా జీవితంలో మరువరాని మలుపు అది. మరిచిపోలేను.

ఇక్కడికి వచ్చాను. పిచ్చెత్తినట్లయింది. రోజూ కూర్చుని ఏడవడమే నా పని.

'నన్ను 'అమ్మా' అనరా శేఖరం' అనేది పిన్ని.

చాలాకాలం పాటు నా కలా పిలవడం చాతనయేది కాదు. 'అమ్మ' అందామనుకున్నప్పుడల్లా నాకు మా అమ్మే గుర్తుకొచ్చి ఏడుపొచ్చేది.

నా కోసం ఏవేవో తెప్పించేది పిన్ని. ఆ వస్తువులతో, బట్టలతో నన్ను మచ్చిక చేసుకుందామని ప్రయత్నించేది. అంతేగాని ప్రేమతో చేసుకోవడం ఆవిడకీ చాతకాలేదు. ఆవిడకి అటువంటి ప్రేమ

అనుభవం కాలేదు కనుక. తెచ్చి పెట్టుకుంటే వచ్చేది కాదు కనుక!

కాలం నన్ను మార్చింది. నా కోసం, నా చదువు కోసం పాటుపడుతున్న వీళ్ళ ఋణం తీర్చుకోలేను అనిపించింది. అక్కడున్న అమ్మా వాళ్ళకి ఈయన డబ్బు రూపేణా కూడా సాయపడుతుండటం చూస్తుంటేవాడిని. వీళ్ళని ప్రేమించడం నా కర్తవ్యం అనిపించింది. ప్రయత్నించాను. కష్టపడి అలవాటు చేసుకున్నాను. పిన్ని అమ్మ అయింది. బాబాయిగారు నాన్నగారయ్యారు. అది నా కర్తవ్యం. అంతే!' నిట్టూర్చాడు బావ.

'పెద్దత్తయ్యని కూడా 'అమ్మ' అనవచ్చుగా' అన్నాను.

''అనలేను. అంటే నా కర్తవ్యం దెబ్బతిని పోతుంది. సర్వశక్తులూ ధారపోసి ఒక పిల్లాడిని వాళ్ళ వాడిని చేసుకున్నారు వీళ్ళు. 'అమ్మా' అని పించుకోగలిగాను అని ఆనందపడుతోంది ఆవిడ. మనిషికి 'అమ్మ' అన్నది ఒక్కతే ఉంటుంది. నేను ఇద్దరిని 'అమ్మా' అనడం ఇద్దరూ సహించలేరు. అసలు అమ్మ సహించకపోయినా నేనేమీ అనుకోను. కాని ఈవిడ ఒకవిధంగా చెప్పాలంటే వీళ్ళకి ఋణపడి ఉన్నాను. వాళ్ళకి కొడుకుగా పరిపూర్ణ మయిన సంతృప్తి నివ్వడమే నా 'ధ్యేయం' అని కాసేపాగి 'నువ్వొక విషయం గ్రహించావో లేదో సరోజా, పెద్దమ్మ వచ్చినప్పుడు ఆవిడ పట్ల అమ్మ ప్రవర్తన ఎలా ఉంటుంది?'

కొంతవరకు తెలిసినా బావ నోటనే చెప్పిం చాలని 'మామూలుగానే ఉంటుందే' అన్నాను.

'ఉండదు. తన చేతిలోని బొమ్మని ఎవరో ఎత్తుకు పోయేందుకు వస్తే భయపడే పిల్లలా ఉంటుంది. ఆవిడ ఉన్నన్ని రోజులూ అనుక్షణం మా ఇద్దరినీ కనిపెట్టే ఉంటుంది. అందుకనే ఇందాక డాక్టరు దగ్గరకు నిన్ను కూడా వెంట వెళ్ళమంది. ఆవిడలోని మాతృత్వం నన్ను గెలుచు కుని వెంట తీసుకుపోతుందని భయం వలన!.. చివరికి ఆవిడ వెళ్ళిపోతానన్న రోజున తేలికపడు తుంది పాపం. మళ్ళీ ఆవిడ మనస్సు కష్టపడ కుండా మంచి చీర, పిల్లలకి కూడా బట్టలు తెప్పించి ఇస్తుంది.

ఇవన్నీ ఎందుకంటావు? నా కోసం! కొడుకుగా నన్ను నిలుపుకోవడం కోసం.. ఆవిడకి తెలుసు. ప్రేమ అన్న పరీక్షలో అసలు తల్లితో తను పోటీపడి గెలవలేదని. అందుకనే ఆ అవసరం ఎక్కడ వస్తుందో అని భయపడుతుంది.

నేను పుట్టినది ఇక్కడ కాకపోయినా పెరిగినది ఇక్కడ. వీళ్ళ కొడుకుగా వ్యవహరింపబడ్డాను. అలాగే నిలబడతాను. అది నా విధి.'

'బాగానే ఉంది కాని బావా—నీ తమ్ముడు కదా, అతనంటే నీకు వల్లమాలిన అభిమానం కదా అతని చదువుకి సాయం చేయమని అడగ మంటే కూడా ఎందుకంత నిష్ఠురంగా మాట్లా డావు? పాపం పెద్దత్తయ్య ఎంత బాధపడిందో తెలుసా?'

'తెలుసు. కాని నాలోనూ అమాయు ఉంది, నాకూ దూరం అయినా 'అమ్మ' వాడికి దూరం కాలేదు. అందుకనే వాడంటే నాకు జెలసీ. ఆ విష యం ఆవిడకీ తెలియాలి. వాడికీ తెలియాలి. అందరికీ తెలియాలి.. నేను చాలా విలువయినది పోగొట్టుకున్నాను. వాడికది స్వంతం. ఆ అదృష్టం చాలు వాడికి..'

హఠాత్తుగా ఏదో వినబడి మెట్ల వైపుకి వెళ్ళాను. అప్పటికే పెద్దత్తయ్య మెట్లు దిగి వెళ్ళిపోతోంది. నాకు వినబడినది ఆవిడ ఏడుపు.

'నీ మనస్సు విశాలం కాదు బావా— చాలా సంకుచితం' అని కోపంగా అనేసి విసురుగా కిందికి వెళ్ళిపోయాను.

'ఏమన్నాడే డాక్టరూ' అనడిగింది చిన్నత్తయ్య.

నిజంగానే బుద్ధి కాలేదు. పెద్దత్తయ్యకి అన్యాయం జరిగిపోతోంది. దీన్ని నా చేతనయినంత వరకు సరిదిద్దాలి—

'గుండె జబ్బు కదా— పైగా ఏదో దిగులు ఉన్నట్టు అగపడుతున్నా రావిడ!..రోజులలో పడింది. ఎప్పుడయినా కావచ్చునన్నాడు.'

ఏడ్చేసింది చిన్నత్తయ్య. 'అదుట్ట అమాయకు రాలే సరోజా చిన్నతనం నుంచీ కూడా! పిల్లలంటే పడి చచ్చిపోయేది! 'సుఖంగా అంకంత ఇంట్లో ఇంటి నిండా పిల్లలతో బ్రతకాలే సావిత్రీ! చిన్న తనంతో మనం పెద్దగా సుఖపడుతోంది లేదు. దాని క్కారణం నాన్నగారికి చేతినిండా డబ్బు లేకపోవడం. మళ్ళీ జీవితంలో ఇటువంటి కష్టం కలగకూడదు.' అంటుండేది. కాని దురదృష్టవంతు రాలు—దాన్ని వెన్నంటే ఉంటాయి కష్టాలని తెలియదప్పట్లో! చాలా కష్టజీవి. మా బావగారికి వచ్చే ఆ కాస్త సంపాదనతోనే గుట్టుగా జీవితం లాగేస్తుండేది పాపం. అటువంటిది అదేమిటో దయ తీరిపోయింది దానిమీద.

నా ఇంటికి ఒక వెలుగు నిచ్చింది అదేకదుటే! లేకపోతే పిల్లల రాతలేని నా ముఖానికి 'అమ్మా' అనిపించుకునేంత అదృష్టం ఎక్కడిది?.. డబ్బులో దానికన్నా మెరుగే అయినా అది అదృష్టవంతు రాలు కనుక దీనికి కడుపు పండింది. నాకీ అదృ ష్టం లేకపోయింది. చివరికి ఎంతటి త్యాగం చేసిందంటే ఆ అదృష్టంలో నాకది భాగం ఇచ్చిందే! దాని ఋణం ఎలా తీర్చుకోగలను చెప్పు? మనం డబ్బు సాయం చేస్తున్నామనుకో, కాని నా నట్టింట పెట్టంత మగపిల్లాడు 'అమ్మా' అని తిరిగే భాగ్యం సామాన్యమయినదా— కలలో నయినా అనుకున్నానా!'

'నిజమే కాని అత్తయ్యా, పెద్దత్తయ్యకి ఒక దిగులు పట్టుకు పీడిస్తోందని నా అనుమానం.'


'ఏమిటది?'

'బావ ఆవిడ్ని 'అమ్మా' అనడం లేదని'

కాసేపు ఆవిడ ఏమీ మాట్లాడలేదు.

'నేను వాడిని అనద్దన్నానుటే! నా అంత మంగ బిడ్డ. వాడిష్టం. అయినా వాడు నీతికి నిలబడ్డాడు. కడుపున కనకపోయినా వాడిని అప్పటి నుంచి పెంచిన దాన్ని నేను, ఇంత వాడిని చేసినది నేను, వాడి చేత అమ్మ అనిపించుకోవలసినదాన్ని నేను. వాడు నన్ను అలా పిలుస్తుంటేనే చాలు నా జన్మ తరించిపోయినట్టుంటుంది.. ఇంకా ఇద్దరు పిల్ల లున్న అదృష్టవంతురాలది. నాకున్న ఈ కాస్త కూడా తను భాగం పంచుకోవాలనుకోవడం దేనికి? అది చేసిన ఈ సహాయానికి జన్మంతా కృతజ్ఞు రాలిగా ఉంటాను గా.'

లాభంలేదు. ఇందులో ఎవ్వరూ మారే మనుషు



[illegible] లేదు. ఇన్ని ఏళ్ళా జరిపించుకుండో, చూస్తూ ఉరుకోవడం తప్ప వాళ్ళాంటివాళ్ళు చేయగలిగింది లేదని పించింది.

చదువుకోవడం పూర్తయి పడుకునే ముందు ఓరికివే పెద్దత్తయ్య పడుకున్న గది వైపు వెళ్ళి చూశాను. మంచం మీద అటు ఇటు కదులు

## ముగింపు

తోంది. దగ్గరగా వెళ్ళి 'నిద్ర పట్టలేదా అత్తయ్యా?' అనడిగాను.

'లేదమ్మాయ్. పెద్దదాన్నయిపోయాను. ఆటే కాలం లాగలేవింకా!' దుస్తరగా అమాటే అన్నద




ముత్యాలవంటి
తెల్లని పలువరస...
సుప్రసిద్ధమైన డెంటానిక్
పద్ధతి ద్వారా మీకు
అందమైన తెల్లని దంత
ములను, ఆరోగ్య
వంతమైన చిగుళ్ళను
చేకూర్చగలదు.
... మరియు
...కోసిల్ తొలగించును.

బెంగాల్ కెమికల్స్
డెంటానిక్
ఆంటిసెప్టిక్ టూత్ పౌడర్






హుఁ! తస్! నస్!



సుఖ జీవిత సేవ
"సిద్ధ వైద్య మహిమ"
సిద్ధుల పాటిచేసి కీర్తికి ఒక ఆరోగ్యదాయము
కే. టి. కృష్ణమూర్తి ఆచారి గారి
'మేల్ మాయిల్ మందు'
(Regd)
దీర్ఘకాల చర్మరోగములకు చక్కని నివారిణి

నల్లరంగు, ఎర్రరంగు పొడలు, దద్దులు, పొట్టులు, గజ్జి (చర్మసంబంధము) పొడలు గల చోట్లలో తిమ్మిర్లు, సూదితో-పొడిచినప్పుడు నొప్పి లేకుండుట, నిన్నపడి బొబ్బలు గలిగినా తెలియకుండుట, దుర్నీరు సర్వ అవయవములందు వ్యాపించి, రక్తములో కలిసి కుష్టు కలుగజేయుట, (నరములు సంబంధము) చేతి వేళ్ళు ముడుచుకొనుట, బొబ్బలు లేచుట, ముక్కు బంధనములు, పాదములందు పల్లపు పుండ్లు ఏర్పడుట, కాలువేతులు వేళ్ళు తగ్గుట, ముక్కు పొట్లనడుట చూచుటకు వినుగు పుట్టించు గణములు (అస్థి సంబంధము) నీటికి చక్కని నివారిణి.

1 మండలం (40 రోజులు) మూనె. లేహ్యము రు. 11/- తపాల ఖర్చు రు. 2-50
8 ఔన్సుల శ్రీ పరమాత్మ తైలం రు. 5/- తపాల ఖర్చు రు. 2/-

సిద్ధ డాక్టర్

కే. టి. కృష్ణమూర్తి ఆచారి & సన్సు
5/22, మేల్ మాయిల్ P.O., (N.A. Dt.)


కదూ!'

'భలేదానివే, అటువంటిదేమీ అనంగా! మందు మాత్రం జాగ్రత్తగా వాడండి, ఆవి కొచ్చిన భయం లేదు. అన్నాడు అంతే.

'నువ్వు విన్నట్టే చెప్పావు కదు నేను!' అని నవ్వి 'బావనే చేసుకుంటావు కదూ!' అంది

'ఇప్పుడా మాటలన్నీ ఎందుకత్తయ్యా!

'ఎవరేమన్నా వినకు. శేఖరాన్నే చేసుకో. వాడి మనస్సు నవనీతం. నువ్వంటే వాడికీ అమితమయిన ఇష్టం.'

తెలుసు నన్నట్టుగా తల ఊపాను.

'చదువుకోవడం అయిందా — మరి వెళ్ళి పడుకో. కొంచెం గుండెలో నెప్పిగ ఉన్నట్టుంది నిద్రపట్ట లేదిప్పటి దాకా నిదుర వస్తోంది లే!' అంటూ పక్కకి పత్తిగిలి పడుకుంది

లేచి వచ్చేశాను.

నేనూ, బావా, భార్యభర్తలమయితే చూడా లని పెద్దత్తయ్య కోరిక. చదువు పూర్తయ్యేదాకా అటువంటివి జరగకూడదని చిన్నత్తయ్య పట్టుదల. ఆ కోరిక తీరేదాకా ఆవిడ ప్రాణం ఉంటుందా అనిపించింది. ఆలోచిస్తూనే పడుకున్నాను..

తెల్లవారు జామున మళ్ళీ చదువుకునేందుకు లేచినప్పుడు చూస్తే పెద్దత్తయ్య మంచం మీద లేదు. కాసేపు చూశాను.. ఇంకా సేపు చూశాను. మనిషి అయిపు లేదు. ఖంగారు పుట్టి బావ గది కేసి వెళ్ళాను— చెబుదామని.

బావ గదిలో లైటు వెలుగుతోంది. మంచం మీద పెద్దత్తయ్య పడుకునుంది. మంచం పక్కనే కుర్చీలో కూర్చుని ఆవిడ వంకే చూస్తున్నాడు బావ.

'బావా!' అని పిలిచాను.

నా వైపు చూసి, లేచి బయటికి వచ్చాడు. అతని ముఖం చూడగానే నాకు భయం వేసింది. ఏడ్చి ఏడ్చి ఉన్నట్టున్నాడు..!

'బావా!' అన్నాను ఖంగారుగా.

'అమ్మ పోయింది సరోజా!'

'ఏ అమ్మ— పెద్దత్తయ్యా?'

'అవును సరోజా—మా అమ్మే!'

వెంటనే నా కెందుకో కోపం వచ్చేసింది. 'ఇప్పుడు నువ్వు నా ముందు అన్నమాట కోసం ఆవిడ తపించిపోయింది. 'అమ్మా' అని నువ్వు పిలిచే ఉంటే అసలు పోయేదే కాదు. పోయినా సంతృప్తిగా ప్రాణం వదిలేది' అన్నాను ఆవేశంగా.

'ఆవిడ ముఖం వంక చూసి వచ్చిన తరువాత మాట్లాడు సరోజా.'

లోపలికి వెళ్ళి చూశాను.

సంతృప్తితో వెలిగిపోతోంది! సాధించాలను కున్నది పొందిన ఆనందం ఆవిడ ముఖంలో స్పష్టంగా కొట్టవచ్చినట్లు అగపడుతోంది.

నాకు నమ్మకం కలిగింది.

'నన్ను క్షమించు బావా.' అన్నాను.

'ఫరవా లేదు.. రాత్రి నువ్వు మాట్లాడి వెళ్ళ గానే నా దగ్గరకు వచ్చింది అమ్మ. నువ్వెప్పుడి పిలవద్దంది— తను పోయే దాకా!

పద, ఈ వార్త పిన్నికి చెప్పాలి. తమ్ముడ్ని, చెల్లాయిని లేపించాలి.'

ఇద్దరం బరువుగా కదిలాం. ◉